# అనుబంధం

## అధ్యయనము 1

# నిర్గమకాండము యొక్క రచయిత

సాంప్రదాయపరంగా నిర్గమకాండము అను పుస్తకమును మరియు మిగతా పంచ ఖండాలు యొక్క రచయిత మోషేగా పరిగణించబడ్డాడు. అయితే, కొంతమంది, ఈ పుస్తకాలను మోషే వ్రాసాడు అంటే నమ్మరు. "పంచ ఖండాలను జాగ్రత్తగా పరిశీలించిన విద్యార్థులు ఒకే మానవ రచయిత యొక్క భావనపై అరుదుగా పరిగణించబడు పునరావృతం చేయబడ్డ పదాలు, వాటి శైలి, లోపాలు మరియు అసమానతలను గూర్చి తెలుసుకుంటారు" అని Bernhard W. Anderson చెప్పాడు.[1]

Anderson పంచ గ్రంథాలలో ఉన్న మూడు ప్రధానమైన రకాలను వర్ణించి మరియు ఇలా ముగించాడు, "యూదా, Protestant, మరియు Catholic పండితులు నిర్వహించిన సిద్ధాంతం ఏమనగా పంచ గ్రంథాలు అనేది అనేక సంప్రాదాయాలు లేదా 'మూలాలు' [sources] కలిసి మిళితమైన ఒక మిశ్రమ పని."[2] పంచ గ్రంథాలు దాని యొక్క ప్రస్తుత మరియు తుది రూపమును దాదాపు క్రీ.పూ. 400కు చేరేవరకు "ఈ విధమైన సాంప్రదాయాలు వివిధ దశలుగా ఒకదానితో ఒకటి కలపబడ్డాయి అని చెప్పాడు."[3]

తదుపరి, ఇది మాత్రమే పరిపూర్ణ కథ కాదు, కానీ పత్రాలకు (documents) ముందు వందల సంవత్సరాలు oral traditions (కథల రూపంలో నోటితో చెప్పబడే కాలం) ఉన్నాయి అని Anderson చెప్పాడు. పర్యవసానంగా, ఆయన ఇలా రాసాడు,

> పంచ గ్రంథముల సాంప్రదాయముల చరిత్ర అనేది సుదీర్ఘ మరియు క్రియాశీలకమైన ప్రక్రియను సూచిస్తుంది, అది ఇశ్రాయేలీయుల కథ ప్రజల జీవితముల నుండి మౌఖికంగా [orally] రూపొందించబడి ప్రత్యేకమైన సమృద్ధితో కూడిన [కథనాల రచనలు] సమయము నుండి వివిధ రచయితల ద్వారా తమ సొంత సమాజంలో సాహిత్య సూత్రీకరణ ఇవ్వబడి, చివరగా బైబిల్లోని మనం పొందుకున్న పంచ గ్రంథాలు Priestly రచయిత [Writer] ద్వారా సమకూర్చబడునంతవరకు సూచిస్తుంది.[4]

ఈ వివరణ ప్రకారంగా, oral traditions ఉన్నాయి, తరువాత వివిధ పత్రాలు వ్రాయబడ్డాయి మరియు చివరకు ఆ పత్రాలన్నీ క్రీ.పూ. 5లో జీవించిన మతపరమైన (priestly) యాజకుల వ్యక్తి ద్వారా పొందుపరచబడ్డాయి. ఈ ఆలోచన మోషే యొక్క రచనకు అత్యంత ప్రసిద్ధిగాంచిన ప్రత్యామ్నాయ దృక్పధానికి ప్రాతినిధ్యం వహిస్తుంది, ఇది పత్రాల పరికల్పన. ఈ పరికల్పన యొక్క ఆలోచన ఏమనగా నాలుగు ప్రాథమిక పత్రాలను ఉపయోగించి కొన్ని వందల సంవత్సరాల కాలంపాటు వివిధ సంపాదకీయుల

ద్వారా సంపాదకీయం చేయబడినవి పంచ గ్రంథాలు. అవి సంపాదకీయం చేయబడిన క్రమంలో చూస్తే, నాలుగు ఉపయోగించబడిన పత్రాలు (documents) క్రింద ఇవ్వబడినవి:

(1) క్రీ.పూ. 9వ శతాబ్దం నాటి ముందుది J పత్రము, లేదా Yahwist పత్రము. దేవుడు అని పేరుకు ప్రతిగా "Yahweh" (יהוה), లేదా "Jehovah" (యెహోవా) అను పేర్లు ఎక్కువగా ఉపయోగించినందున ఈ పత్రము గుర్తింపునొందదగినది. దీని రచయితే Yahwistగా సూచించబడెను.

(2) తరువాత వ్రాయబడినది, బహుశా క్రీ.పూ. ఎనిమిదవ శాతాబ్దం నాటిది E పత్రము లేదా Elohist పత్రము, ఇది దేవుడు అను పేరుకు ప్రతిగా "ఎలోహీం" (אֱלֹהִים) అని ఉపయోగించబడుతుంది. దీని రచయిత Elohistగా సూచించబడెను.

(3) క్రీ.పూ. ఏడవ శతాబ్దంలో యోషియా సంస్కరణ కాలంలో వ్రాయబడింది అది D పత్రముగా లేదా Deuteronomist పత్రముగా చెప్పబడింది. ఈ వ్రాతలు, ద్వితీయోపదేశకాండము తరువతా నామకరణం చేయబడ్డాయి, ఎక్కువగా ఆ పుస్తకములోని (ద్వితీయోపదేశకాండము) విషయాలే సంపాదకీయం చేయబడ్డాయి. దీని రచయిత Deuteronomistగా సూచించబడెను.

(4) నాలుగింటిలో చివరిది, క్రీ.పూ. ఆరు లేదా ఐదవ శతాబ్దంలో వ్రాయబడినట్లు చెప్పబడింది, అది P పత్రము లేదా Priestly పత్రము. ఇది ఎందుకు ఇలా పిలువబడుతుందంటే యాజకుల ద్వారా వ్రాయబడినది లేదా సంపాదకీయం చేయబడింది మరియు "యాజకుల" ఇష్టాలను మాత్రమే నమోదు చేస్తుంది.[5]

మొత్తంగా, ఈ సిద్ధాంతం యేమని సూచిస్తుందంటే J పత్రము మొదటిగా వ్రాయబడింది మరియు తరువాత సంపాదకీయుడి ద్వారా E పత్రముగా సంపాదకీయం చేయబడింది, ఫలితంగా JE అను రాతపత్రి/లిఖిత పత్రి వచ్చింది, ఇది కొంతకాలం వరకు ఉనికిలో ఉన్నట్లుగా చెప్పబడింది. అటు తరువాత, మరొక సంపాదకుడి ద్వారా D పత్రము జతచేయబడింది, తద్వారా JED అనేవి వంద యేండ్లపాటు లేదా ఇంకా ఎక్కువ యేండ్ల పాటు పంచ గ్రంథాలగా యేర్పడ్డాయి. చివరకు, ఒక యాజకుడు లేదా యాజకుల సమూహము P పత్రమును జతపరచారని, తద్వారా JEDP పరిపూర్ణమైనదని సిద్ధాంతకర్తలు చెప్తున్నారు. ఈ పక్రియ చోటుచేసుకుంది అని చెప్పడమంటే, ఈ సంపాదకులు లేదా కూర్పుచేసినవారు అసలైన వాటికి తరువాత పత్రాలను జతచేయడం మాత్రమే కాక, వారి సొంత ఆలోచనలు మరియు తలంపులను కూర్చి సంపాదకీయం చేసారు. చివరి ఫలితం ఏమనగా నాలుగు పత్రముల కలయిక మరియు పత్రములను సమకూర్చిన సంపాదకీయుల యొక్క సహకారం.

ఇది Documentary పరికల్పన (Hypothesis) యొక్క వర్ణన, పంతొమ్మిదవ శతాబ్దం చివర్లో Julius Wellhausen ద్వారా శాస్త్రీయ సూత్రీకరణకు చేరుకుంది. అప్పటినుండి, మొదటి/అసలు (original) సిద్ధాంతమునకు మార్పులను సూచించారు. అయినను, అనేక liberal పండితులు[6] నాలుగు మూలాల వెర్షన్ను (JEDP) దాని పరిపూర్ణ రూపమును అంగీకరించనప్పటికీ Documentary పరికల్పనను కొంత అంగీకరిస్తారని చెప్పడం మంచిది.

Documentary పరికల్పనను హత్తుకొనేవారు, పంచ గ్రంథాలు సంపాదకీయం చేయబడిన అసలైన నాలుగు పత్రములలో మూడింటిని నిర్గమకాండములో కనుగొంటామని వారి నమ్మకం. అయితే, మనం Documentary పరికల్పనను తిరస్కరించి మోషే రచయిత రచించాడని ఎందుకు నమ్ముతాము?[7]

*మొదట, Documentary పరికల్పన రుజువు నమ్మకంగా లేదు.* Documentary పరికల్పనను అంగీకరించువారు ఈ విధంగా చెప్తున్నారు, ఉదాహరణకు, దేవుడు అను పేరునకు ప్రతిగా వేర్వేరు పేర్ల యొక్క ఉపయోగం వివిధ మూలాలను రుజువు చేస్తుంది. ఆది. 1లో దేవునికి "ఎలోహీం" అను పేరు ఉపయోగించారు; ఆది. 2లో "Yahweh Elohim" ("దేవుడైన యెహోవా") అని మొదటిగా ఉపయోగించారు. అయితే, వివిధ దైవ పేర్లను ఉపయోగించుట, దేవునిని సూచించుటకు రచయిత వేర్వేరు పేర్లను ఉపయోగించెనని తెలియజేస్తుంది. ఒక సందర్భంలో ఒక అర్థమునిచ్చుటకు ఒక పేరును ఆయన ఉపయోగించియుండవచ్చు మరియు మరొక సందర్భంలో మరొక అర్థమునిచ్చుటకు మరొక పేరును ఆయన ఉపయోగించియుండవచ్చును. బహుశా దేవునికి సృష్టితో, మానవ జాతితో లేదా ప్రత్యేకముగా ఇశ్రాయేలీయులతో నున్న సంబంధమును గూర్చి తెలియజేయుటకు "Yahweh" అను పేరు ఉపయోగించబడెను. "Yahweh" దేవుని ప్రత్యేక నిబంధన పేరు.

Documentary పరికల్పనను అంగీకరించువారు "Doublets" ఉనికిని గమనిస్తారు - (Doublets) అనగా ఒకే కథను వివిధ వివరాలతో రెండుసార్లు చెప్పబడింది. ఉదాహరణకు, అబ్రాహాము తన భార్యయైన శారను గూర్చి రెండుమార్లు అబద్ధమాడెను (ఆది. 12:10-16; 20:1-18), మరియు ఇస్సాకు తన భార్యను గూర్చి అబద్ధము చెప్పెను (ఆది. 26:6-11). ఇవి వేర్వేరు పత్రాల్లో కనిపించే ఒకే కథ యొక్క వైవిధ్యాలు అని సిద్ధాంతం చెప్తుంది. అయితే, ఇతర వివరణలు కూడా ఉండవచ్చును. అబ్రాహాము ఒకసారి అబద్ధమాడుట ద్వారా ప్రయోజనం పొందినట్లైతే, అతడు రెండవమారు కూడా అబద్ధమాడుతాడు. తదుపరి, తన తండ్రి ప్రవర్తననుండి ఇస్సాకు కూడా నేర్చుకొనియుండవచ్చును. Anderson చెప్పిన పునరావృతాలు, లోపాలు మరియు అసారుప్యతలు ఉనికిలో ఉండవు లేదా సులభంగా వివరించబడగలవు.

Documentary పరికల్పనను సమర్థించేవారు కూడా పంచ గ్రంథములో కాలవ్యత్యాసమును కనుగొంటున్నారు - అంటే అది చాలాకాలానికి/తరువాత కాలంలో వ్రాయబడియుంటుందని మరియు మోషే ద్వారా వ్రాయబడియుండవచ్చునని సూచిస్తుంది. ఒక ఉదాహరణ ఏమనగా, తరచు ఆదికాండములో చెప్పబడిన ఒంటెలు (12:16లో వలె; 24:10) అబ్రాహాము కాలం తరువాత వరకు పెంపుడు జంతువులుగా చూడబడలేదు. మరొక ఉదాహరణ ఏమనగా అబ్రాహాము కథలో చెప్పబడిన ఫిలిష్తీయులు (ఆది. 21:32) క్రీ.పూ. పదమూడవ శతాబ్దం వరకు కూడా అనగా అబ్రాహాము తరువాత చాలా కాలము వరకు కనాను దేశములోకి రాలేదు. నిర్గమకాండము రచయిత ఆయన వ్రాసిన సంఘటనల చాలాకాలం తర్వాత జీవించాడని ఒంటెలు మరియు ఫిలిష్తీయులు అను ప్రస్తావించబడిన పదాలు సూచిస్తాయని విమర్శకులు చెప్తున్నారు. అలాటి రచయిత కథ వివరాలను కల్పించి ఉంటాడు.

అయితే, విమర్శకుల ద్వారా ముందుచబడిన రుజువు వివాదంగా ఉంది. పదమూడవ శతాబ్దం కంటే ముందే ఫిలిష్తీయులు దేశంలో ఉన్నారని కొంతమంది పండితుల నమ్మకం, మరియు ఒంటెలు మునుపే పెంపుడు జంతువులుగా ఉండుంటాయి అని ఉనికిలో ఉన్న రుజువు చెప్తుంది.[8] ఫిలిష్తీయులు పేరు నామకరణమును బట్టి చూస్తే, బహుశా అతని కాలంలో ఆ ప్రదేశంలో నివశించిన కొంతమంది ప్రజల పేరును పెట్టి వ్రాతప్రతులు తయారు చేయు వ్యక్తి వాక్యమును నవీకరించి యుండవచ్చును అని చెప్పొచ్చు.

Documentary పరికల్పనకు సంబంధించిన ఇతర వివాదాలు ఇదే రూపంలో వివరించవచ్చును. వాస్తవంగా, Documentary పరికల్పన అంగీకరించమని ఒత్తిడి చేసే ఒకేఒక్క విషయము వ్యతిరేక - అతీంద్రియ ఆలోచన (antisupernatural bias) అని అయిష్టత వీక్షకులు చెప్తుంటారు. కొంతమంది వ్యక్తులు ధర్మశాస్త్రంతో సహా ప్రతిదానికి ఒక సహజమైన వివరణను కనుగొనడానికి నిశ్చయించుకుంటారు.

*రెండవాదిగా, పంచ గ్రంథము యొక్క రచయిత మోషే అని నమ్మడానికి మనకు మంచి కారణాలు ఉన్నాయి.* కారణాలేవనగా: (1) మోషే పంచ గ్రంథం రచయితగా దీర్ఘకాల సాంప్రదాయం చెప్తుంది; (2) మోషే వ్రాస్తున్నట్లుగా పంచ గ్రంథం మాట్లాడుతుంది; (3) క్రొత్త నిబంధన గ్రంథంలో "ధర్మశాస్త్రం" మరియు "మోషే" సమానంగా పరిగణించబడినప్పుడు (యేసు కూడా పరిగణించినప్పుడు; యోహా. 5:46, 47); మరియు (4) పంచ గ్రంథం వ్రాయడానికి మోషేకు సమయం ఉంది, సత్తా ఉంది, శిక్షణ ఉంది మరియు కారణం ఉంది. పంచ గ్రంథ రచయితగా గుర్తించబడుటకు ఉత్తమమైన వారు లేరు. నిర్గమకాండము మూడవ వ్యక్తిలో మోషేను సూచిస్తుందను వాస్తవం మోషే రచనను నిరాకరించదు ఎందుకనగా ఇతర ప్రాచీన రచయితలు తమను మూడవ వ్యక్తిగా సంబోధించేవారు.

Documentary పరికల్పన అంగీకరించుటకు అంగీకార యోగ్యమైన రుజువులు లేవు గనుక మోషే నిర్గమకాండము యొక్క రచయితగా గుర్తించబడాలి.

---

సూచనలు

[1]Bernhard W. Anderson, *Understanding the Old Testament*, 3d ed. (Englewood Cliffs, N.J.: Prentice-Hall, 1975), 18. [2]Ibid., 19. [3]Ibid. [4]Ibid., 21. [5]వివరించబడిన పత్రములు మరియు వాటి ప్రక్రియను ద్వారా పంచ గ్రంథం ఏర్పడినదన్న వివరణ David Noel Freedman, "Documents," in *The Interpreter's Dictionary of the Bible*, ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1962), 1:860-61లో ఇవ్వబడింది. [6]"ఉదారవాద" (Liberal) ఇక్కడ వాక్య ప్రేరణ పట్ల తక్కువ వీక్షణ కలవాడిగా సూచించబడ్డాడు అందుచేత బైబిల్ యొక్క శబ్దిత (verbal) ప్రేరణను, పరోక్షతను, అద్భుతముల వాస్తవమును, యేసు దైవత్వమును (కన్య గర్భము, అద్భుతాలు, మరియు క్రీస్తు పునరుత్థానముతో సహా) అనుమానిస్తారు. [7]తరువాత వాదనలు మరియు Gleason L. Archer, Jr., *A Survey of Old Testament Introduction*, rev. and exp. (Chicago: Moody Press, 1994), 113-40లో కనబడవచ్చు. [8]Ibid., 180-81.

## అధ్యయనము 2

# నిర్గమకాండము యొక్క తేదీ

నిర్గమకాండములో చెప్పబడిన సంఘటనలు నిజంగా జరిగినవి అని చెప్పేవారికి కూడా - మోషే నిజమైన వ్యక్తి మరియు నిర్గమకాండము కూడా చారిత్రిక సంఘటన - నిర్గమకాండము కాలమును (date) గూర్చి మాత్రం ఇంకా ప్రశ్నలు ఉన్నాయి. అనేకమైన తేదీలు ప్రతిపాదించబడినవి. ప్రధాన గురుపైన (Archbishop) Ussher లెక్కల ప్రకారంగా, నిర్గమము క్రీ.పూ. 1491లో చోటుచేసుకుంది.[1] ఇరవైయవ శతాబ్దం మొదట్లో C. R. Conder అను వ్యక్తి నిర్గమము క్రీ.పూ. 1520లో జరిగిందని చెప్పాడు.[2] John J. Bimson యొక్క ఇటీవల ప్రతిపాదన క్రీ.పూ. 1470ని సూచిస్తుంది.[3] అయితే, అధికమంది పండితులు ఒకటి లేదా రెండు తేదీలకు మాత్రమే మొగ్గు చూపుతారు.

విస్తృతంగా అంగీకరించబడిన తేదీలలో ఒకటి క్రీ.పూ. 1290 (ఆలస్య తేదీ). ఈ తేదీ ఎక్కువగా పురావస్తు ఆవిష్కరణలపై ఆధారపడి ఉంది. The Merneptah Stela, సుమారు క్రీ.పూ. 1220 తేదీన చెప్తుంది ఆ సమయంలో ఇశ్రాయేలీయులు ఒక రాజ్యంగ కనాను దేశంలో ఉన్నట్లు సూచిస్తుంది. అందుచేత, వారు అంతకుమునుపే దేశము (కనాను)లోకి ప్రవేశించి ఉంటారు. అనేక పురావస్తు ప్రాంతాలు విస్తృతమైన విధ్వంసమును గూర్చి రుజువు చూపుతున్నాయి, ఇవి సుమారు క్రీ.పూ. 1250 తేదీగా చెప్పవచ్చు. యెహోషువ నాయకత్వంలో ఇశ్రాయేలీయులు కనానును జయించారని చెప్పుటకు రుజువుగా ఇది అనువదించబడింది. ఇలాటి రుజువు/ఆధారం, Merneptah Stela ఇశ్రాయేలీయులు కనానులో క్రీ.పూ. 1220కు మునుపే ఉన్నారని చెప్పిన విషయానికి సరిపోతుంది.

ఇశ్రాయేలీయులు కనానును క్రీ.పూ. 1250లో జయించినట్లైతే, నలభై ఏండ్లు ముందుకు లెక్కపెడితే నిర్గమము క్రీ.పూ. 1290లో జరిగిందని అని చెప్పవచ్చును. ఇతర కారణాలకు ఇది సరియైన తేదీగా కనిపిస్తుంది. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో బానిసలుగా ఉన్నప్పుడు వారు నిర్మించిన ధాన్యాదులను నిలువచేయు పట్టణములలో ఒకటి రామెసేసు మరియు సుమారు క్రీ.పూ. 1290లో రామెసేసు II[4] ఐగుప్తులో ఫరోగా పరిపాలించడం మొదలుపెట్టాడు.

ఇంకా, బైబిల్ ప్రకారంగా, ఇశ్రాయేలీయులు అరణ్యంలో గడిపిన సంవత్సరాలలో తీవ్రమైన శత్రువులను ఎదుర్కొన్నారు. ఐగుప్తు నుండి కనాను వరకు ఇశ్రాయేలీయులు ప్రయాణం చేసిన ప్రాంతాలు క్రీ.పూ. పదిహేనవ శతాబ్దం వరకు జనవాసాలు లేకుండా ఉంది కానీ క్రీ.పూ. పదమూడవ శతాబ్దంలో జనాలు నివసించేవారు అని పురావస్తు అధ్యయనం తెలియజేస్తుంది. అయితే, నిర్గమము పదిహేనవ శతాబ్దంలో కంటే

పదమూడవ శతాబ్దంలోనే జరిగి ఉండవచ్చును.

క్రీ.పూ. 1290కు ప్రత్యామ్నాయము 1 రాజులు 6:1లోని వాక్యముపై ఆధారపడి ఉంది, నిర్గమము అనేది సొలొమోను దేవాలయమును పూర్తి చేయడానికి 480 ఏండ్లు ముందు జరిగిందని ఈ వచనము ద్వారా తెలుస్తుంది:

> నాలుగు వందల ఎనభైయవ సంవత్సరములో ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నుండి బయటకు వచ్చిన పిమ్మట, ఇశ్రాయేలీయులను సొలొమోను పరిపాలిస్తున్న నాల్గవ సంవత్సరములో, జీవ్ నెలలో, అది రెండవ మాసము, ఆయన దేవుని ప్రత్యక్ష గుడారమును నిర్మించుటను ప్రారంభించెను.

సాధారణ అంచనా ప్రకారం దేవాలయము సుమారు క్రీ.పూ. 965లో నిర్మించబడినదైతే, నిర్గమము సుమారు క్రీ.పూ. 1445లో జరిగి ఉండవచ్చు (ప్రారంభ తేదీ)[5] మరియు సుమారు క్రీ.పూ. 1405లో విజయం సాధించి ఉండవచ్చు. న్యాయాధి. 11:26లో, తన కాలము కంటే మూడు వందల యేండ్ల క్రితమే అమ్మోను ప్రాంతమును ఇశ్రాయేలీయులు స్వాధీనం చేసుకున్నారని యెఫ్తా చెప్పాడు. యెఫ్తా సుమారు క్రీ.పూ. 1100లో జీవించి నిర్గమమును క్రీ.పూ. 1400 అని చెప్పెను గనుక ఇది విజయము క్రీ.పూ. 1400ల్లో జరిగినట్లు చూపిస్తుంది. తదుపరి, క్రీ.పూ. పదిహేనవ శతాబ్దంలో రామెసేసు ఫరో అవ్వకున్నను, దానికంటే ముందుగానే "రామెసేసు" అను పేరు ముందుగానే పిలువబడి మరియు యాకోబు తన కుటుంబమును ఐగుప్తులోకి రప్పించి వారిని స్థిరపరపరచిన ప్రదేశముకు ఆ పేరు పెట్టబడింది (ఆది. 47:11). క్రీ.పూ. 1445 తేదీని అంగీకరించువారు, క్రీ.పూ. 1290 తేదీకి ఆధారంగా ఉన్న వాదనలు సరిపోనివి, గడువైపోయినవి, లేదా తప్పుగా అనువదించబడిన రుజువులు అని సమర్ధిస్తారు.

నిర్గమము క్రీ.పూ. 1290లో జరిగిందని మొదటగా లెక్కించినవారు బైబిల్ చారిత్రక ఖచ్చితత్వాన్ని ఎక్కువ పరిగణలోకి తీసుకుంటారు. వారు 1 రాజులు 6:1ని ఎలా చూస్తారు? పాత నిబంధన గ్రంథంలో ఆ సంఖ్యలు అక్షరార్థంగా (ఉన్నది ఉన్నట్లుగా) తీసుకొనకూడదు గానీ, కొన్నిసార్లు గుర్తుగా/చిహ్నంగా ఉపయోగించబడుతాయి - అనగా, అవి అంశములను సూచిస్తాయి. వారు "నలభై సంవత్సరములను" ఒక తరంగా (కుటుంబంలో ఒక తరం) అనువదించారు. ఆ తరము వారు పూర్తిగా మరణించేవరకు ఇశ్రాయేలీయులు అరణ్యంలో "నలభై యేండ్లు" తిరిగినట్లే, 1 రాజులు 6:1 కూడా అక్షరార్థంగా 480 యేండ్లు అని చెప్పక పన్నెండు తరములు గూర్చి మాట్లాడుతుంది అని అనువదించబడింది. అయితే, ఒక తరము అనేది ఎక్కువగా ఇరవై - ఐదు యేండ్లు ఉంటుంది కాని నలభై యేండ్లు కాదు. ఇరవై యేండ్లు సగటున పన్నెండు తరములను ఒక్కొకటి మనము లెక్కేస్తే, సూచించబడిన కాలమంతా అక్షరార్థంగా 480 యేండ్లు అవ్వదు కానీ సుమారు మూడు వందల యేండ్లౌతాయి. మనము ఈ సంవత్సరాలను క్రీ.పూ. 960కి జోడిస్తే, ఫలితం క్రీ.పూ. 1260 ఇది 1290కి చాలా దగ్గరగా ఉండి ఆ వచనము యొక్క అవసరాలను మరియు పురావస్తు ఆధారాలను కూడా తృప్తి పరుస్తుంది.

నిర్గమకాండము తేదీని గూర్చిన వాదనలు అసంపూర్తిగా ఉన్నాయి మరియు

ఒకదానినొకటి రద్దు చేయునట్లు ఉన్నాయి. ఈ ప్రధాన ప్రత్యామ్నాయాలు రెండూ, క్రీ.పూ. 1290 మరియు క్రీ.పూ. 1445 సాంప్రదాయవాదుల (conservatives) (బైబిల్ ప్రేరణను పూర్తిగా నమ్మే వ్యక్తులు) ద్వారా అంగీకరించబడ్డాయి. బైబిల్ ప్రేరణను అంగీకరించని వారికి, నిర్గమకాండము యొక్క తేదీ/కాలము అనవసరం.

క్రైస్తవ వీక్షణ ప్రకారంగా, నిర్గమకాండము క్రీ.పూ. పదమూడవ శతాబ్దంలోనైనా లేదా పదిహేనవ శతాబ్దంలో జరిగినను, నాలుగు సత్యాలు మాత్రం స్పష్టంగా ఉన్నాయి:

(1) నిర్గమకాండములో చెప్పబడిన సంఘటనలు నిజంగా జరిగాయి.

(2) ఐగుప్తు చరిత్రలో నూతన సామ్రాజ్యం కాలంలో ఈ నిర్గమము జరిగింది - ఐగుప్తు తన ఉన్నతాధికారమును సాధించిన కాలము. నిజానికి, పశ్చిమ ఆశియాలో ఐగుప్తుకు ఉన్నతాధికారం కలదు. ఏదేమైనా, దేవుడు అప్పుడు ఉనికిలో ఉన్న గొప్ప రాజ్యమును ఓడించి ఇశ్రాయేలీయులను విడిపించాడు.

(3) నమోదు చేయబడిన సంఘటనలు మరియు గ్రంథములో కనబడు ధర్మశాస్త్రము ఇంచుమించు అవి జరిగిన సమయములోనే లేదా ఇవ్వబడిన సమయంలోనే వ్రాయబడినవి.

(4) నిర్గమము ఎప్పుడు జరిగినను సరే, నిర్గమకాండము గ్రంథము యొక్క ప్రేరణ మాత్రం ఒకటే.

---

సూచనలు

[1]Henry H. Halley, *Halley's Bible Handbook*, 24th ed., rev. (Grand Rapids, Mich.: Zondervan, 1965), 32. [2]C. R. Conder, "The Exodus," in *The International Standard Bible Encyclopedia*, ed. James Orr (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1915), 2:1053. [3]John H. Walton, "Exodus, Date of," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 260. [4]అక్షరక్రమం, తేదీలు వంటివి, ఒక మూలం (source) నుండి మరొకదానికి మారుతూ ఉంటుంది. చరిత్రకారులు ఈ ఫరోను "Rameses," "Ramesses," "Ramsses," లేదా "Ramses"గా సూచిస్తారు. నిర్గమ. 1:11 ప్రకారంగా, ఐగుప్తులోని గిడ్డంగుల (నగరంలో) ఒకటి "రామెసేసు" లేదా "రామెసేసు" (Rameses). [5]మునుపు తేదీ Gleason L. Archer, Jr., *A Survey of Old Testament Introduction*, rev. and exp. (Chicago: Moody Press, 1994), 239-52లో అనుకూలంగా ఉంది; Odis D. Duncan, "Dating the Exodus from Egypt: A Look at the Biblical Data," *The Journal of Biblical Interpretation and Application* 1 (July-September 2002): 79-92; and John J. Bimson and David Livingston, "Redating the Exodus," *Biblical Archaeology Review* 13 (September-October 1987): 40-53. [6]నిర్గమకాండము యొక్క తేదీకి సంబంధిన ప్రధాన వాదనలు మరియు రెండు ముఖ్య స్థానాలకు వ్యతిరేకంగా వాదనలు John H. Walton, *Chronological and Background Charts of the Old Testament*, rev. and exp. (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1994), 102-3లో సూచించబడ్డాయి.

# అధ్యయనము 3

# ఐగుప్తు దేశం

ఇశ్రాయేలీయుల నాలుగు వందల సంవత్సరాలు తాత్కాలిక నివాసం చేసిన ఐగుప్తు దేశము పశ్చిమ ఆసియాలోని నాగరికత యొక్క పురాతన కేంద్రాలలో ఒకటి (ఇంకొకటి మెసొపొతమియాలో ఉంది). అబ్రాహాము జననానికి చాలాకాలం క్రితం, గొప్ప పిరమిడ్లను నిర్మించిన శక్తివంతమైన ఫరోలను కలిగిన గొప్ప దేశం. క్రీ.పూ. నాల్గవ సహస్రాబ్దిలో, ఐగుప్తీయులు వ్రాసే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకున్న సంస్కృతుల్లో మొట్టమొదటిదిగా నిలచింది; వారు చిత్రలేఖనం యొక్క రూపమును ఉపయోగించారు, తద్వారా ఇది చిత్రలేఖనంగా (hieroglyphics) పిలువబడింది. నేటి ఆధునిక పర్యాటకులు పిరమిడ్ల ద్వారా ఆకర్షితులైనట్లు, అబ్రాహాము మరియు ఇతర పితరులు ఆ ప్రదేశమును వీక్షించినప్పుడు అక్కడనున్న స్మారక చిహ్నాలు, ఆస్తులు, మరియు ఐగుప్తు అధికారమును చూచి ఆశ్చర్యపోయి ఉంటారు.

## దాని పేరు

ఐగుప్తుకు హెబ్రీ పేరు ఏమనగా "మిస్రాయిము" (מִצְרַיִם, *Mitsrayim*), హాము కుమారుని పేరు (ఆది. 10:6, 13). ఐగుప్తు "మిస్రు"గా కనానీయులకు తెలియును, (మిస్రు) అనగా బహుశా ఆవరణములు కలిగిన దేశము/భూమి. "మిస్రాయిము" అను పేరు హెబ్రీ బైబిల్లో రెండు ద్వంద్వ రూపంలో, అనగా "రెండు ఐగుప్తులు" బహుశా ఐగుప్తు ఎగువ భాగమును మరియు దిగువ భాగమును సూచిస్తుంది.[1] "ఐగుప్తు" అను పదము Memphis (Αἴγυπτος, *Aiguptos*) పేరుకు గ్రీకు రూపం నుండి తీసుకొనబడి ఉండవచ్చు.[2] ప్రాచీన ఐగుప్తీయులు తాముగా తమ భూమిని (దేశమును) "మిస్రాయిము" అని పిలువలేదు; కానీ, "యెర్ర భూమి" (ఎడారి) నుండి "నల్లభూమిని" (వరదల కాలంల నైలు నది జమచేసిన సారవంతమైన మన్ను) ప్రత్యేకపరచుటకు "భూమి" లేదా ద్వంద్వ/రెండు భూములు అని పిలచారు.[3]

## దాని భూగోళం

ఐగుప్తు ఎల్లప్పుడు రెండు భాగాలుగా విభజింపబడుతుంది: దిగువ ఐగుప్తు (ఉత్తరాన), ఇది డెల్టా మరియు Memphisకు దక్షిణాన నైలు లోయలో ఒక చిన్న భాగమును కలిగి ఉంటుంది, మరియు ఎగువ ఐగుప్తు (దక్షిణాన), ఇది "సరైన ఇరుక (నైలు) లోయను కలిగి ఉంటుంది."[4] ఇశ్రాయేలీయులు ప్రథమంగా డెల్టా ప్రాంతంలో

నివసించారు అని "గోషెను"గా పిలువబడింది (ఆది. 45:10, 11; 46:28). ఈ ప్రాంతంలోనే పీతోము మరియు రామెసేసను పట్టణములు (నిర్గమ. 1:11)లో ఉన్నాయి.

ఐగుప్తు యొక్క అతి ముఖ్యమైన భౌగోళిక ప్రాంతం నైలు నది. క్రీ.పూ. ఐదవ శతాబ్దంలో Herodotus ఐగుప్తును గూర్చి "నైలు బహుమానము" అని చెప్పాడు. నైలునది ప్రపంచపు పెద్ద నదులన్నిటిలో ఒకటి, ఇంచుమించు నాలుగు వేల మైళ్లు దూరం ప్రవహిస్తుంది. దక్షిణము నుండి ఉత్తరమునకు ప్రవహించే కొన్ని పెద్ద నదులలో ఇది ఒకటి. నైలు ఐగుప్తీయులను నివసించునట్లు చేస్తుంది. నది రెండు వైపులా నున్న భూభాగము మాత్రమే సాగు చేయబడుతుంది. "తొంబై - తొమ్మిది శాతం జనాభా నైలు నది ద్వారా సాగుచేయబడగల నాలుగు శాతం ప్రాంతంలో నివసిస్తున్నారు, మరియు అక్కడక్కడ ఉన్న ఒయాసిస్సులు మినహా మిగిలిన భూమియంతా ఎడారే" అని Charles F. Pfeiffer చెప్పాడు.[5] అక్కడ వర్షపాతం అసలు ఉండదు.

ఐగుప్తును గూర్చిన అత్యంత ప్రాముఖ్యమైన సత్యం ఏమంటే నైలునది సాధారణంగా ఊహించదగినది మరియు ప్రయోజనకరమైనది. ఇది ప్రతి యేడాది పొంగుతుంది అని లెక్కించవచ్చు, కానీ ఎక్కువగా కాదు, కాబట్టి బంజరు భూమిలో పంటను కలిగిస్తుంది. ఈ వరదలు నీటిని మాత్రమే అందించడం కాదు గానీమట్టి నుండి ఫలమును రప్పించుట కొరకు ప్రతి యేడాది ఒక క్రొత్త పొరను నిక్షిప్తం చేస్తుంది.[6]

ఐగుప్తు భూగోళ శాస్త్ర పరిణామాలు క్రింద ఇవ్వబడినవి:

(1) *జాతీయ ఐక్యత.* ఉత్తరాది ప్రజలకు మరియు దక్షిణాది ప్రజలకు మధ్య సహజమైన అడ్డంకులు ఏమియు లేవు. వాస్తవానికి, భూమి రెండు భాగాలు మధ్య రవాణాకు మరియు సంభాషణకు నైలునది ఒక సహజ పద్ధతిని అందించింది. (2) *సహజ రక్షణ.* ఇతర దేశాలతో పోల్చుకుంటే, ఐగుప్తు ముట్టడి నుండి సురక్షితంగా ఉంది, ఉత్తరాన సముద్రము ఉంది మరియు పశ్చిమాన, దక్షిణాన, ఉత్తరాన ఎడారి ఆ దేశము చుట్టూ ఉంది. (3) *ఋతువుల ఏకతత్వం.* ఋతువుల సాత్వికము, మరి ముఖ్యంగా నైలునది యొక్క సౌమ్యము, ఐగుప్తీయుల మనస్సుపై ప్రభావితం చూపాయి. మెసొపొతమియ ప్రజలకన్నా మరియు వారి దేవతలకన్నా - వారు మరియు వారి దేవతలు వేరు - ఎక్కువ ఊహించదగినవి మరియు ఎక్కువ దయగలవి.[7] (4) *ఖనిజ సంపద.* ఐగుప్తులో అన్ని రకములైన విలువైన రాళ్లు, ఖనిజాలు, నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉన్నాయి. ఆ దేశము ఎంత సంపన్నమైనదో పురావస్తుశాస్త్ర ఆవిష్కరణలు తెలియజేస్తాయి. అయితే, ఐగుప్తులో "ఇళ్లకు లేదా నౌకలకు మంచి కలప(కర్ర) లేదు."[8]

## దాని చరిత్ర

మొట్టమొదటిసారిగా నమోదుచేయబడిన సమయంలోనే, ఐగుప్తు రెండు రాజ్యములుగా విభజింపబడింది. ఈ ప్రారంభ విభజన భూమి యొక్క పేరు మరియు దాని చిహ్నములను బట్టి తీయబడింది. Menes లేదా Narmerగా పిలువబడే గొప్ప రాజు చేత దేశము క్రీ.పూ. 3000లో ఐక్యపరచబడింది. ఆ సమయం నుండి, పశ్చిమ

ఆసియాలోని ఏ ఇతర దేశముకన్నా, ఐగుప్తు ఒక ఐక్యత/ఏకీకృత భూమిగా ఉంది. అయితే, ఐగుప్తు ప్రజలు తమ దేశము యొక్క ద్వంద్వ స్వభావమును మరువలేదు: "ఫరోలు ఎల్లప్పుడు కూడా 'ఎగువ మరియు దిగువ ఐగుప్తుకు రాజు' మరియు రెండు భూములకు ప్రభువు.'"[9]

సుమారు క్రీ.పూ. 280, యాజకుడైన Manetho ప్రాచీన ఐగుప్తు చరిత్రను ముప్పై రాజవంశాలుగా విభజించాడు. అతడు ఐగుప్తు అధికారంలో మూడు ప్రధాన కాలాలను గుర్తించాడు - పాత రాజ్యం, మధ్య రాజ్యం, క్రొత్త రాజ్యం - మరియు శూన్యం, బలహీనతతో కూడిన మధ్య కాలం. ఆయన రచన ప్రస్తుతం లేకపోయినను, ప్రాచీన చరిత్రకారులచే ఉదాహరణగా తీసుకొనబడి శాతాబ్దాలుగా పునరావృతం చేయబడుతుంది. John H. Walton, Kenneth A. Kitchen రచనను ఉదాహరించి, ఐగుప్తు చరిత్ర యొక్క సమయము/కాలమును గూర్చి క్రింద చెప్పాడు:[10]

| **ఐగుప్తు కాలనిర్ణయం** |
|---|
| ప్రాచీన కాలం (క్రీ.పూ. 3000-2700)<br>*రాజువంశాలు 1, 2* |
| పాత రాజ్యం (క్రీ.పూ. 2700-2160)<br>*రాజువంశాలు 3-8* |
| మొదటి మధ్యంతర కాలం (క్రీ.పూ. 2160-2010)<br>*రాజువంశాలు 9, 10* |
| మధ్య రాజ్యం (క్రీ.పూ. 2106-1786)<br>*రాజువంశాలు 11, 12* |
| రెండవ మధ్యంతర కాలం (క్రీ.పూ. 1786-1550)<br>*రాజువంశాలు 13-17* |
| నూతన రాజ్యం (క్రీ.పూ. 1550-1069)<br>*రాజువంశాలు 18-20* |
| మూడవ మధ్యంతర కాలం (క్రీ.పూ. 1069-656)<br>*రాజువంశాలు 21-25* |
| Saite-Persian కాలం (క్రీ.పూ. 664-332)<br>*రాజువంశాలు 26-31*** |
| *రాజువంశాలు 27 నుండి 31 వరకు Persianలవి. |

పాత రాజ్యము కాలంలో గొప్ప పిరమిడ్లు నాల్గవ సామ్రాజ్య కాలంలో నిర్మించబడెను. క్రొత్త రాజ్యము కాలము తరువాత, ఐగుప్తు అధికారం క్షీణించింది:

> ఐగుప్తు యొక్క నిజమైన శక్తి వేగంగా మునిగిపోయింది/క్షీణించింది. ఐగుప్తీయుల మద్దతుపై ఆధారపడినందున హెబ్రీ ప్రవక్తలు వారి రాజులను గద్దించారు (యెష. 30,

31; యిర్మీ. 46 చూడండి). ఐగుప్తుకు ఆస్సిరియాతో లేదా బబులోనుతో ఎటువంటి పోలిక లేదు మరియు నిజానికి పర్షియా రాజ్యం అధికారంలోకి రావడంతో "బలహీనమైన రాజ్యంగా" మారి (యెహె. 29:15), రాబోయే నిజమైన జాతీయ స్వాతంత్ర్యమును కోల్పోయింది.[11]

రెండవ మధ్యంతర కాలంలో, Hyksos అను విదేశీయ సెమెటిక్ రాజులు ఐగుప్తును పరిపాలించారు. క్రీ.పూ. మూడవ శతాబ్ద చరిత్రకారుడైన, Manetho ప్రకారంగా, "Hyksos ఐగుప్తును హింసాత్మక దండయాత్ర ద్వారా చేజిక్కించుకున్నాడు," మరియు "అమోరీయుల తిరుగుబాటు" ఫలితంగా సింహాసనమును అధిరోహించుకున్నారని చెప్పే పండితుల చేత ఇటీవల ఈ ఆలోచన సవాలు చేయబడింది.[12]

Hyksos మరియు యాకోబు కుటుంబం మధ్యనున్న సంబంధం అస్పష్టంగా ఉంది. యోసేపు మరియు అతని కుటుంబం అక్కడకు (ఐగుప్తుకు) వచ్చినప్పుడు, Hyksos ఐగుప్తును పరిపాలిస్తున్నాడని కొంతమంది అభిప్రాయం, కానీ ప్రత్యామ్నాయ ఆలోచన ఏమనగా ఇశ్రాయేలు ఐగుప్తులో ప్రవేశించినప్పుడు ఒక స్థానిక ఐగుప్తీయుడు సింహాసముపై ఉన్నాడు మరియు ఇశ్రాయేలీయులను హింసించింది మాత్రం Hyksos.[13] ఏదిఏమైనా, ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి తప్పించుకున్న కాలం మాత్రం, క్రొత్త రాజ్యము కాలము (క్రీ.పూ. 1550-1069) - పశ్చిమ ఆసియాలో ఐగుప్తు అధికారంలో ఉన్నప్పుడు ఇది విస్తరణ సమయము.

### దాని పాలకులు[14]

*Hatshepsut* (క్రీ.పూ. 1486-1468) మోషేను దత్తతు తీసుకున్న తల్లిగా, ఆడ ఫరోగా చెప్పబడింది.

> Thutmose II అకస్మాత్తుగా మరణించినప్పుడు (ca. 1479 BCE), శిశువైన Thutmose III యొక్క రాజ్యభారము అతని సవతి తల్లియైన Hatshepsut ద్వారా ఊహించబడింది, ఆమె అతని తండ్రి యొక్క ప్రధాన రాణి మరియు Ahmose వంశస్థురాలు. ఆమె తుదకు రాజుగా అయ్యి, ఆమె సవతి కొడుకుతో కలసి, బహుశా ఆమె చనిపోయేవరకు దగ్గరదగ్గరగా ఇరవై యేండ్లు పరిపాలన చేసెను . . . తరువాత అతని పరిపాలనలో, Thutmose III ఆమె స్మారకమును నాశనము చేసి ఆమె జ్ఞాపకాలను లేకుండా చేసాడు.[15]

*Thutmose III* (క్రీ.పూ. 1490-1436) John A. Wilson చేత వర్ణించబడెను, ఇతడు (John) "పదిహేడు ఉద్యమాలను ఆసియాకు అంకితం చేసి" గొప్ప సైనిక దళం మరియు పరిపాలన సామర్థ్యం కలిగిన మనిషి, "ఇతడు సిరియా [ఉత్తర దిక్కు] వరకు ఉన్న ఐగుప్తు సామ్రాజ్యాన్ని స్థాపించాడు మరియు ఆ ప్రాంతమును నియంత్రించుటకు సైనికదళమును మరియు పౌర దళమును పవేశపెట్టాడు."[16] Gleason L. Archer, Jr., ఇతనిని హింసించు ఫరోగా గుర్తించాడు. Rameses II తరువాత, ఐగుప్తు నుండి మోషే పారిపోయిన సమయంలో Thutmose III సింహాసనమును ఎక్కువ కాలం

అధిరోహించాడు (పరిపాలించాడు) (Hatshepsut's పాలనతో కూడా కలుపుకొని ఏభై - నాలుగు యేండ్లు) అని ఆయన చెప్పాడు. ముప్పై నుండి నలభై సంవత్సరాల తరువాత మండుచున్న పొదలో దేవుడు మోషేను పిలచిన కొంత సమయానికి మునుపే అతడు చనిపోయి ఉండవచ్చును. ఫరో "ప్రతిష్ఠాత్మకమైన మరియు శక్తివంతమైన" పాలకుడిగా గుర్తింపు పొంది, ముఖ్యమైన సైనిక విజయాలను సాధించి అనేక నిర్మాణ కట్టడలను పూర్తి చేశారని Archer చెప్పాడు.[17]

*Amenhotep IV (Akhenaton)* 1369 నుండి 1353 వరకు ఐగుప్తును పరిపాలించెను. ఒకే దేవునిని నమ్మువాడిగా, అతడు కేవలం సూర్య - దేవుడ్ని (Sun-disc Aton) ఆరాధించి ఈ విశ్వాసమును పరిపాలకులపై రుద్దాడు. రాజధానిని Thebes నుండి మళ్లించి అతడు ఐగుప్తు మధ్యలో కట్టించిన Akhetatonకు ("Sun-disc యొక్క Horizon") మార్చాడు. అదే సమయంలో, అతడు తన పేరును Amenhotep ("Amun" అనగా "సంతృప్తి") నుండి Akhenaton ("Sun-discకు ఉపయోగపడేవాడు అని అర్థం"). అయితే, అతని సంస్కరణలు కొన్నాళ్లు మాత్రమే.

> [అతని వారసుడు] Horemheb (క్రీ.పూ. 1347-1318) రాజధానిని మరలా Thebesకు మార్చి, Sun-disc ఆలయమును మూసివేసి, మరియు భవనములను పెళ్లగించి, నూతన నిర్మాణములను ఆ రాళ్లను ఉపయోగించాడు . . . Akhenaton's ఒకే దేవతారాధన పడిపోవుటకు ఎక్కువ సమయం పట్టలేదు.[18]

చివరికి, ఐగుప్తీయులు అతని ప్రభావమును చెరపడానికి ప్రయత్నించారు.

"Amarna పత్రికలు" అనే పత్రాలు Akhenaton's కాలమునకు చెందినవిగా చెప్పబడింది. ఈ పత్రికలు క్రీ.పూ. సుమారు 1365లో Akhenaton's చేత నాడు నిర్మించబడి కొంతకాలమునకు విడిచిపెట్టబడిన ప్రాచీన నగరమైన Akhetaton, నేడు Tell el-Amarnaగా పిలువబడుతున్న నగరంలో కనుగొనబడ్డాయి. అవి Akkadianలో ఒక cuneiformలో వ్రాయబడ్డాయి, అనగా "ఆ కాలంలోని అంతర్జాతీయ దౌత్య భాషలో" వ్రాయబడినవి. వారి అంశం సిరియా - పాలస్తీనాలో ప్రభావం చూపబడిన ఐగుప్తు కుట్ర పరిస్థితిని "వర్ణిస్తుంది; స్థానిక పాలకులు దుర్మార్గము చేయు తోటివాసులను నిందిస్తారు; ఐగుప్తు నుండి సహాయ అభ్యర్ధనలు తరచుగా ఉంటాయి."[19]

క్రీ.పూ. రెండవ సహస్రాబ్దియంతటా పశ్చిమ ఆసియాలోని ఆధారాలలో చెప్పబడిన Habiru ప్రజలను గూర్చి Amarna పత్రికలు మాట్లాడుతున్నాయి. Habiru ప్రజలు ఒక జాతిగా కాకుండా ఒక సంఘీక సమూహముగా చెప్పబడ్డారు. వారిని గురించి చెప్పబడిన ప్రతిసారి, వారు "విదేశీయులుగా" చెప్పబడ్డారు మరియు స్థానిక ప్రజలపై ఆధారపడినవారిగా చెప్పబడ్డారు. "Habiru" అను పదము స్థిరమైన నివాసము లేని ప్రజలను గూర్చి వర్ణిస్తుంది. "హెబ్రీయులు" - కనానును జయించిన ఇశ్రాయేలీయులకు - Habiru వాసులకు కొంత పోలిక ఉంది కానీ ఈ రెండు సమూహాలు పోల్చబడలేవు (సరితూగలేవు) ఎందుకనగా జయమొందిన సమయంలో పశ్చిమ ఆసియాలోని ఇతర భాగాలలో కూడా Habiru వారసులు ఉన్నారు.[20]

*Tutankhamen* (క్రీ.పూ. 1352-1344), "King Tut"గ కూడా పిలువబడ్డాడు

ఇతడు Akhenaton's యొక్క అల్లుడు. క్రీ.పూ. 1355-1352 వరకు Akhenaton'sతో అధికారమును పంచుకొని లేదా అతని తరువాత సింహాసనమును అధిరోహించి పాలించిన Smenkhere (వేరొక అల్లుడు) తరువాత ఫరో అయ్యాడు. Smenkhere గానీ లేదా Tutankhamen గానీ వారి మామ యొక్క విశ్వాసమును అంగీకరించలేదు; "Aton, సూర్యునికి జీవమునిచ్చు బింబము"కు బదులుగా సూర్య దేవుడైన Amonను వారు ఆరాధించారు. అతను చనిపోయినప్పుడు Tutankhamen చిన్నవాడు, మరియు అతని సమాధి 1920ల్లో చెక్కుచెదరకుండా ఉంది.[21] దోచుకొనబడని అతని సమాధి యొక్క గొప్పతనము ఐగుప్తు ధనముకు సాక్ష్యముగా ఉంది.

*Rameses II* (క్రీ.పూ. 1290-1224) బహుశా ఫరోలందరిలో గొప్పవాడు. అందరికన్నా ఎక్కువ కాలం ఆయన పరిపాలన చేసాడు, ఐగుప్తు సామ్రాజ్యమును నిర్వహించాడు, గొప్ప గొప్ప స్మారక చిహ్నాలను నిర్మించాడు. అదనంగా, అతడు "తన కొరకు తన పూర్వికుల స్మారక కట్టడలను కైవసం చేసుకున్నాడు."[22]

*Merneptah* (క్రీ.పూ. 1224-1214) Rameses తరువాత సింహాసమును పొందుకున్నాడు. పాలస్తీన మరియు సిరియాలో ఐగుప్తు శత్రువులకు వ్యతిరేకంగా సైనిక దళమును అతడు ఏర్పరచి అతని విజయము యొక్క జ్ఞాపకార్థముగా steleను విడచెను (సుమారు క్రీ.పూ. 1220). Merneptah Steleతో కలిపి పదాలు ఇలా ఉన్నాయి: "ఇశ్రాయేలు వ్యర్థంగా ఉన్నాడు, అతనికి సంతానం లేదు."[23] ఐగుప్తు సాహిత్యం ఇశ్రాయేలును గూర్చి చెప్పడం ఇది మొదటి సారి మరియు క్రీ.పూ. 1220 నాటికే ఇశ్రాయేలీయులు కనానులో ఉన్నారని చెప్పుటకు రుజువుగా ఉంది.

## దాని సంస్కృతి మరియు మతము

ఫరో "దేవతలకు మరియు మానవులకు మధ్యవర్తిగా ఉండి సమాజానికి ఒక మూలరాయిగా ఉంటే," ఐగుప్తు దేవతలు ప్రకృతి శక్తుల ఆకారాలను, లేదా దాని దృగ్విషయ (సూర్యుడు, చంద్రుడు) ఆకారమును, లేదా వాటి అంశముల (కేవలం క్రమము) ఆకారములవలె వీక్షించబడుతున్నవి.[24] ఫరో, యాజకులు, మరియు ప్రభుత్వ అధికారులు గొప్ప దేవాలయాల్లో ఆరాధించేవారు, అక్కడ దేవాలయ ఆచారాల ద్వారా ఐగుప్తు దేవతల దీవెనలను వారు కోరేవారు. సామాన్య ప్రజలు గృహ దేవతలను ఆరాధించేవారు. "ఇంద్రజాలం మతంలో ఒక భాగంగా అభివృద్ధి చెందింది . . . కానీ చేతబడి మాత్రం శిక్షార్హమైన నేరం."[25]

ఫరో ప్రభుత్వం రాష్ట్ర అధికారులు మరియు లేఖరుల ఉద్యోగిస్వామ్యం (bureaucracy of scribes) చేత సేవలు అందుకొంది. యాజకులకు తమ సొంత ఆస్తులు మరియు పరిపాలనలు ఉన్నాయి. నూతన రాజ్యం మొదలుకొని, రథములతో కూడిన ఒక సైన్యమును నిర్వహించింది. పౌర పరిపాలనలో భాగంగా దేవాలయ పాఠశాలల్లో విద్యను అందించుట జరిగింది. ఐగుప్తు కథలు మరియు కవిత్వాల యొక్క గొప్ప సాహిత్యాన్ని అభివృద్ధి చేసింది, జ్ఞాన - పుస్తకాలను (సామెతల వలె) అభివృద్ధి చేసింది. ఐగుప్తు ప్రథమంగా రైతు సమాజం అయినప్పటికీ, నైపుణ్యం కలిగిన

కళాకారులు మరియు పనివారు ఫరోకు సేవలను అందించి, గొప్ప స్మారక చిహ్నాలను కట్టారు.

చనిపోయిన తరువాత జీవితమును గూర్చిన ఐగుప్తీయుల నమ్మకం మృతదేహాలను మమ్మీగా మార్చడానికి వారిని నడిపించింది. సమాధులలో ఉంచబడిన వ్యాసాలు Osiris, మృతుల దేవతలకు చెందిన వారి యజమానులకు సేవలను అందించుటకు ఉద్దేశించబడ్డాయి.[26]

## ఐగుప్తు మరియు ఇశ్రాయేలు[27]

ఇశ్రాయేలీయుల చరిత్రలో ఐగుప్తుకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఇశ్రాయేలు ఒక రాజ్యంగా అవ్వకమునుపే, దేవుని ప్రజలపై ఐగుప్తీయుల సంస్కృతి యొక్క ప్రభావం ఉంది.

*పాత నిబంధన గ్రంథము.* అబ్రాహాము ఐగుప్తులో సమయమును గడిపాడు (ఆది. 12:10-20), మరియు ఇష్మాయేలు ఐగుప్తీయురాలిని వివాహము చేసుకొనెను (ఆది. 21:21). యోసేపు ఐగుప్తుకు అమ్మబడెను (ఆది. 37:25-28, 36) మరియు ఐగుప్తీయురాలిని వివాహము చేసుకొనెను (ఆది. 41:45). తరువాత, యాకోబు మరియు అతని కుటుంబము ఐగుప్తులో నివసించుటకు వెళ్లెను. ఇతర ఇశ్రాయేలీయుల వలె మోషే పేరు కూడా ఐగుప్తీయుల పేరుకు సంబంధముంది. ఇశ్రాయేలీయులు తమ బానిస బ్రతుకును విడచిన సమయం నుండి, వారు తమకుతాము గుర్తించుకున్నారు - ఐగుప్తునుండి దేవుడు వారిని విడిపించినవానిగా - దేవుడు వారిని గుర్తించాడు (నిర్గమ. 19; 20; 32:1).[28]

పితరుల కాలం తరువాత, ఇశ్రాయేలీయుల రాజుల కాలంలో, ఐగుప్తు ప్రభావవంతమైన అధికారంలో ఉంది - కొన్నిసార్లు ఇశ్రాయేలుకు ప్రత్యర్థిగా - మరికొన్నిసార్లు మిత్రంగా ఉంది. సొలొమోను ఫరో కుమార్తెను వివాహం చేసుకొని (1 రాజులు 3:1) ఐగుప్తుతో వ్యాపారము మొదలుపెట్టెను (1 రాజులు 10:28, 29). "ఐగుప్తు జ్ఞానము"ను గూర్చి 1 రాజులు 4:30లో చెప్పబడింది (యెష. 19:12 చూడండి). ఫరో గెజెరును బంధించెను (1 రాజులు 9:19) మరియు సొలొమోను శత్రువులు ఐగుప్తును ఆశ్రయించెను (1 రాజులు 11:17-22, 40). ఫరో రెహబాము రాజ్యముపై దాడి చేసెను (1 రాజులు 14:25, 26). ఇశ్రాయేలు మరియు యూదయ రాజులు ఐగుప్తు సహాయము కోరెను (2 రాజులు 17:4), కానీ ఐగుప్తుపై ఆధారపడవద్దని అష్షూరీయులు వారిని హెచ్చరించెను (2 రాజులు 18:21). ఐగుప్తు సైన్యం చేత రాజైన యోషీయా చంపబడెను (2 రాజులు 23:29). ఐగుప్తీయులు ఓడించబడి పాలస్తీనా నాది అని చెప్పుకొనుట మానిరి (2 రాజులు 24:7). గెదల్యా హత్య తరువాత ప్రవక్తయైన యిర్మీయాను తమతో తీసుకొని కొంతమంది ఇశ్రాయేలీయులు ఐగుప్తుకు పారిపోయిరి (2 రాజులు 25:26; యిర్మీ. 41-44).

ఐగుప్తు యొక్క నారదుప్పట్లను గూర్చి సామె. 7:16లో చెప్పబడింది (యెహె. 27:7 చూడండి) మరియు యెష. 45:14 "ఐగుప్తు యొక్క ఉత్పత్తులను" గూర్చి

మాట్లాడుతుంది. ప్రవక్తలు ఐగుప్తుకు వ్యతిరేకంగా ప్రవచనాలు చెప్పారు (యెష. 19; యిర్మీ. 46:2-26; యెహె. 29:2-20 చూడండి) మరియు ఐగుప్తుతో సంబంధము కలిగియుండుటను గూర్చి ఇశ్రాయేలీయులను చీవాట్లు పేసెను (యెష. 30:1-5; 31:1). ఒకసారి, ఐగుప్తును యూదాను కాపాడినప్పుడు, ఆ ఉపశమనం తాత్కాలికమే అని యిర్మీయా హెచ్చరించెను (యిర్మీ. 37:11; యెహె. 17:15). ప్రవక్తయైన ఊరియా ఐగుప్తుకు పారిపోయెను, గానీ యూదా రాజునుండి అతడు తప్పించుకోలేకపోయెను (యిర్మీ. 26:20-23).

*క్రొత్త నిబంధన.* యేసు జననము వెంటనే, ఆయన తల్లిదండ్రులు ఆయనను ఐగుప్తుకు తీసుకొని వెళ్లిరి (మత్త. 2:13-23). అపొస్తలుల కార్యములు 7లో స్తెఫను ఐగుప్తును గూర్చి ఒత్తి చెప్పాడు. అపొల్లో అలెక్సెంద్రుకు చెందినవాడు, అది (అలెక్సెంద్రు) ఐగుప్తులో పెద్ద నగరము (అపొ. 18:24). హెబ్రీయులకు 11:26 "ఐగుప్తు ధనమును" గూర్చి చెప్తుంది. ప్రకటన గ్రంథంలో, దుష్టత్వమునకు మూలంగా సొదొమతో కలిపి ఐగుప్తు కూడా చెప్పబడింది (ప్రకటన 11:8).

*బైబిల్లో లేని సూచనలు.* ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉండుటను గూర్చి గానీ ఐగుప్తును విడచి పారిపోవుటను గూర్చి గానీ లౌకికంగా ఎక్కడను నమోదు చేయబడలేదు, హెబ్రీయులు ఐగుప్తుకు వెళ్లుట మరియు అక్కడ బానిసలుగా ఉండుటను గూర్చి ఐగుప్తీయుల వ్రాతాలు మరియు నమోదు చేయబడినవి (inscriptions) చెప్తున్నాయి. ప్రస్తుత సాక్ష్యాలు కూడా ఐగుప్తీయులు తమ సమయమును కనానులో గడిపారని సూచిస్తున్నాయి. ఐగుప్తీయుల సాహిత్యాలలో కొన్ని బైబిల్లో ఉన్న హెబ్రీ జ్ఞాన సాహిత్యాలను (Hebrew wisdom literature) ప్రతిబింబిస్తున్నాయి క్రీ.పూ. ఆరవ శతాబ్దంలో హెబ్రీ కాలనీ Elephantine ద్వీపంలో తమ సొంత ఆలయమును నిర్మించుకొని మరియు క్రీ.పూ. ఐదవ శతాబ్దంలో పర్షియా కాలంలో యూదయ గవర్నరరుకు ఉత్తరం వ్రాసారు. తరువాత, అలెక్సెంద్రియలో ఒక పెద్ద యూదుల కాలనీనివసించింది, అక్కడ Septuagint (పాత నిబంధన గ్రంథమును గ్రీకులోకు అనువదించుట) అనువదించబడింది.

---

సూచనలు

[1]John D. Davis, *A Dictionary of the Bible*, 4th rev. ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1957), 190. [2]Charles F. Pfeiffer, ed., "Egypt," in *The Biblical World: A Dictionary of Biblical Archaeology* (Grand Rapids, Mich.: Baker Book House, 1966), 207; John A. Wilson, "Egypt," in *The Interpreter's Dictionary of the Bible*, ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1962), 2:39. [3]Pfeiffer, 207-9; Wilson, 39. [4]H. W. Fairman, "Egypt," in James Hastings, *Dictionary of the Bible*, 2d ed., ed. Frederick C. Grant and H. H. Rowley (Edinburgh: T. & T. Clark, 1963), 231. [5]Pfeiffer, 209. [6]Kenneth A. Kitchen, "Egypt," in *Eerdmans' Handbook to the Bible*, ed. David Alexander and Pat Alexander (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 151. [7]"ఐగుప్తీయుల ప్రపంచం యొక్క ఏకరూపత దాని

నమ్మకం మై ఒక మార్పు విడిచింది" అని Jack P. Lewis వ్రాసాడు. (Jack P. Lewis, "Bible Archeology and Geography," in *The World and Literature of the Old Testament*, ed. John T. Willis [Austin, Tex.: Sweet Publishing Co., 1979], 94.) [8]Wilson, 41. [9]Kenneth A. Kitchen, "Egypt, Land of," in *The Zondervan Pictorial Encyclopedia of the Bible*, ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975), 2:227. [10]John H. Walton, *Chronological and Background Charts of the Old Testament*, rev. and exp. (Grand Rapids, Mich.: Zondervan, 1994), 62-63; see Kenneth A. Kitchen, "Egypt, History of," in *Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 2:328-30. Dates are approximate.

[11]Kitchen, *Eerdmans' Handbook*, 154. [12]John J. Davis, *Moses and the Gods of Egypt: Studies in Exodus*, 2d ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1986), 40. [13]Gleason L. Archer, Jr., *A Survey of Old Testament Introduction*, rev. and exp. (Chicago: Moody Press, 1994), 221. [14]ఈ పాలకులు ఇక్కడ చేర్చబడ్డారు ఎందుకనగా చరిత్రకారులు వాటిని సంఘటనలతో లేదా నిర్గమకాలపు కాలంతో సంబంధం కలిగి ఉన్నారు గనుక. ఫరో పాలనకు తేదీ/సమయం Wilson 48-50 నుండి వచ్చినవి. పురాతన తేదీలు సుమారుగా ఒక మూలం నుండి మరొక మూలానికి మారుతూ ఉంటాయి. [15]David P. Silverman, ed., *Ancient Egypt* (New York: Oxford University Press, 1997), 32. [16]Wilson, 48. [17]Archer, 228. [18]John Keating Wiles, "Akhenaton," in *Mercer Dictionary of the Bible*, ed. Watson E. Mills (Macon, Ga.: Mercer University Press, 1991), 18-19. [19]John Keating Wiles, "Amarna," in *Mercer Dictionary of the Bible*, ed. Watson E. Mills (Macon, Ga.: Mercer University Press, 1991), 22-23. [20]Ibid. Habiru గురించి మరింత సమాచారం కోసం, Edward F. Campbell, Jr., "The Amarna Letters and the Amarna Period," *Biblical Archaeologist* 23 (February 1960): 2-22 చూడండి; మరియు Niels Peter Lemche, "Habiru, Hapiru," in *Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 3:6-10.

[21]Wilson, 50. [22]Ibid., 51. [23]Ibid., 52. [24]Kitchen, *Eerdmans' Handbook*, 151-52. [25]Ibid., 152. [26]Ibid. [27]బైబిల్ కు మరియు ఐగుప్తుకు సంబంధించిన అదనపు సమాచారం Kitchen, *Eerdmans' Handbook*, 152-54లో ఇవ్వబడింది. [28] లేవీయ. 19:36; 26:13; సంఖ్యా. 20:15, 16; 24:8; ద్వితీ. 1:27; 5:6; 6:21; 16:1; 26:8; యెహో. 9:9; 24:6; న్యాయాధి. 2:1, 12; 6:8; 1 సమూ. 8:8; 12:6; 2 సమూ. 7:6; 1 రాజులు 8:9, 16, 21, 51; 2 రాజులు 17:7; 1 దిన. 17:21; 2 దిన. 5:10; నెహె. 9:9, 18; కీర్త. 81:10 చూడండి. [29]Emil G. Kraeling, "Elephantine Papyri," in *The Interpreter's Dictionary of the Bible*, ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1962), 2:83-85.